

చిన్నశంకరంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గంగాధర్‌రావు



చిన్నశంకరంపేట: సంగాయిపల్లిలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న జడ్పీటీసీ మాధవి



చిన్నశంకరంపేట: శాలిపేటలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, సర్పంచ్

# బీఆర్ఎస్‌కే అన్నివర్గాల ప్రజల మద్దతు

**● కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం ● 'సంక్షేమ పథకాలే' బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష ● ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు**

చిన్నశంకరంపేట/నిజాంపేట/రామాయంపేట/, నవంబర్ 21: అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉందని, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం చిన్నశంకరంపేటతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ.. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో వివరాలను ప్రజలకు వివరించారు. జడ్పీటీసీ మాధవి, సర్పంచ్ సత్తమ్మ సంగాయిపల్లిలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. శాలిపేటలో వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్ సర్పంచ్ పోచయ్య ఇంటింటికీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరిస్తూ మరోసారి బీఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ హేమ వెంకటేశం, హేమచంద్రం, మహేశ్, రమేశ్, మండలంలోని సంబంధిత గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్‌విండో చైర్మన్‌లు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

☛ రామాయపేట పురపాలికలోని ఎన్నికల ప్రచారాలు జోరుగా కొనసాగుతున్నాయి. కార్తు గుర్తుకు ఓటు వేసి మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీ గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. మంగళవారం పట్టణంలోని మూడో వార్డులో పురపాలిక వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, ఆరో వార్డులో కౌన్సిలర్ దేమె యాదగిరి, నాల్గో వార్డులో గజవాడ నాగరాజు, 11వ వార్డులో చిలుక గంగాధర్, పదో వార్డులో చింతల రాధాభవానీ, 12వ వార్డులో సరాఫ్ సౌభాగ్య , మల్యాల కవిత, ఐదో వార్డులో శోభ కొండల్‌రెడ్డి, బొర్ర అనిల్ వేర్వేరుగా ప్రచారాలు నిర్వహించారు.

☛ మంగళవారం నిజాంపేట మండలంలోని కల్వకుంటలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి వైస్ ఎంపీపీ అందె ఇందిరాకొండల్‌రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేసి మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అందె కొండల్‌రెడ్డి, నాయకులు చింతల స్వామి, వెంకట్ గౌడ్, రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులతో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

## కార్యకర్తలను కాపాడుకుంటాం

**● మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి**

చిన్నశంకరంపేట: క్షేత్రస్థాయిలో పార్టీకి కార్యకర్తలే బలమని, ఇతర పార్టీ ల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చిన్నశంకరంపేటకు చెందిన 20 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యువకులకు పద్మాదేవేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. ఆడబిడ్డగా మరోసారి ఆశీర్వదిస్తే మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. పద్మాదేవేందర్‌రెడ్డి విజయం కోసం తమ వంతు కృషి చేస్తామని పార్టీలో చేరిన యువకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాదగిరి, మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, నాయకులు వెంకటరామిరెడ్డి, హేమచంద్రం తదితరులు ఉన్నారు.



రామాయపేట మున్సిపల్ ఆరో వార్డులో ఇంటింటీ ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ యాదగిరి



రామాయంపేట: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న అబ్జర్వర్ పృథ్వీరాజ్

## విద్యార్థులు ఓటును వినియోగించుకోవాలి

**● జిల్లా ఎన్నికల ప్రత్యేక అబ్జర్వర్ పృథ్వీరాజ్**

రామాయంపేట, నవంబర్ 21: ఓటు ఉన్న ప్రతి విద్యార్థి తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల ప్రత్యేక అబ్జర్వర్ పృథ్వీరాజ్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం రామాయంపేటకు విచ్చేసిన ఎన్నికల అబ్జర్వర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థులను, లెక్చరర్లను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెలాఖరున (30వ తేదీ) ఎన్నికలు ఉన్నాయని, 18 ఏండ్లు నిండి ఓటు హక్కు ఉన్న వారు కచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలకు ఉల్లంఘిస్తే వారిపై చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద అన్ని వసతులను కల్పించాలని ఆదేశించారు.



రామాయంపేట క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఫోర్‌వీల్ డ్రైవర్ల సంఘం

## ఫోర్‌వీల్ డ్రైవర్లను ఆదుకుంటాం

**● ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి**

రామాయంపేట, నవంబర్ 21: ప్రభుత్వపరంగా ఫోర్‌వీల్ డ్రైవర్లను ఆదుకుంటామని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రామాయంపేటకు చెందిన ఫోర్‌వీల్ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో 20 మంది ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, కంఠారెడ్డి తిరుపతి రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ గులాబీ కండువాలను కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 30 తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి విజయానికి కృషి చేయాలన్నారు.అందరూ సమిష్టిగా కృషి చేస్తేనే పద్మాదేవేందర్‌రెడ్డికి లక్ష మెజార్టీతో ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, ఏఎంసీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగరి, మండల పట్టణ పార్టీల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, గజవాడ నాగరాజు, చిలుక గంగాధర్, శ్యాం సుందర్, చింతల యాదగిరి, డ్రైవర్ల సంఘం ఖలీం, సాల్మన్‌రాజు, సాబీర్, నర్సింహులు, రాజు, ప్రసాద్, రాజకుమార్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



కల్వకుంటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ ఇందిరాకొండల్‌రెడ్డి, నాయకులు



రామాయపేటలో ఇంటింటీ ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి

## వంద శాతం పోలింగ్ లక్ష్యం

**● 'వాక్ ఫర్ ఓట్'ర్యాలీలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా**

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 21: ఈనెల 30న జరిగే ఎన్నికల్లో జిల్లాలోని మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో 100 శాతం పోలింగ్ లక్ష్యంతో 'స్వీప్' ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. 'వాక్ ఫర్ ఓట్'అనే నినాదంతో మంగళవారం జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఓటర్ పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా ప్రలోభాలకు గురి చేస్తే సీ-విజిల్ యాప్ లేదా 1950 ద్వారా సమాచారం అందించాలని సూచించారు. ఓటరుగా పేరు నమోదు చేసుకున్న18 ఏండ్లు నిండిన యువకులు కచ్చితంగా ఓటును వినియోగించుకోడంతోపాటు కుటుంబ సభ్యులందరూ ఓటింగ్‌లో పాల్గొనేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా యువ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు.




ర్యాలీలో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా, అధికారులు, యువత

కార్యాక్రమంలో ఆదనపు ఎస్పీ మహేందర్, డీఈవో రాధాకిషన్, డీఐఈవో సత్యనారాయణ, స్వీప్ నోడల్ అధికారి బ్రహ్మాజీ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఆర్వో రాజేశ్వర్, కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, కళాజాత బృందం పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో నేడు పద్మారెడ్డి ప్రచారం

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 21: నేడు జిల్లా కేంద్రంలోని 9, 10, 11, 26, 27 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఇంటింటీ ప్రచారం నిర్వహిస్తారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటలకు జీకేఆర్ గార్డెన్ వద్దకు బీఆర్ఎస్ నాయకు లు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.